ఘనంగా సేవాలాల్ జయంతి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రూ.57 లక్షలతో నిర్మించిన బంజారా భవన్‌ను ఆయన ప్రారంభించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా అభ్యున్నతి సాధిస్తున్నారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, బాలాజీ, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.
నారాయణఖేడ్: ఖేడ్ ఎంబీఆర్ కాలనీలోని భవానీ మాత, సేవాలాల్ ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, డీపీవో సురేష్‌మోహన్, జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి భోగ్ బండార్‌లో పాల్గొన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.సంజీవరెడ్డి తన స్వగృహ ఆవరణలో భోగ్‌బండార్ నిర్వహించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, కిషన్‌నాయక్, పల్లవి పరశురాం పాల్గొన్నారు. సేవాలాల్ చౌక్‌లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, నివాళులు అర్పించారు. బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్ పాల్గొన్నారు
జహీరాబాద్: సేవాలాల్ మహరాజ్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద్ మహరాజ్, జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్, ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కిషన్‌రావు పవార్, బీఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు. .
జిన్నారం(పటాన్‌చెరు): టీటీడబ్ల్యూయూఆర్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.
మనూరు(నారాయణఖేడ్): మనూరు, నాగల్‌గిద్దలో


నారాయణఖేడ్: భోగ్‌బండార్‌లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, డీపీఓ సురేశ్‌మోహన్

ప్రత్యేక భోగ్‌బండార్ నిర్వహించారు.
జోగిపేట(అందోల్): సేవాలాల్ జయంతిని బుధవారం అందోల్ జోగిపేట మున్సిపల్ 20వ వార్డు కౌన్సిలర్, బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు రమావత్ చందర్ నాయక్ గిరిజన హాస్టల్ ఆవరణలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భోగ్ బండార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు మాంజ్యా నాయక్, జోగిపేట, వట్టిపల్లి ఎస్ఐలు సామ్యా నాయక్, అంబర్ సింగ్, రంజిత్, దేవి సింగ్, శంకర్ నాయక్, శంకర్, ఎంఈఓ కృష్ణ, పీఆర్‌టీయు మండల అధ్యక్షుడు నరోత్తం, కౌన్సిలర్లు దుర్గేష్, కోరబోయిన నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు సత్యం, లక్ష్మణ్, పాల్గొన్నారు.
కల్హేర్(నారాయణఖేడ్): బల్కంచెల్క తండాలో విశ్వపాళిని జ్వాలముఖి మందిరంలో ధర్మకర్త మూడ్ కిషన్ లలిత దంపతులు భోగ్ భండార్ చేపట్టారు. సిర్గాపూర్‌లో బంజార సంఘం రాష్ట్ర నాయకులు చరణ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు.
పటాన్‌చెరు టౌన్: భవిష్యత్తులో లంబాడీల సహకారం తీసుకొని సేవాలాల్ మహరాజ్ దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు అన్నారు. చిట్కుల్ గ్రామంలో సేవాలాల్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేవాలాల్ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పోల్ సింగ్, బాబు సింగ్, గణేష్, జగన్ బాబు, నారాయణ రెడ్డి వెంకటేష్, రాజ్ కుమార్, బంజారా సంఘం సభ్యులు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌లో
పెద్దకంజర్ల లోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీలత, వైస్ ప్రిన్సిపల్ స్నేహ, నాగేష్, రమేష్ నాయక్, సురేష్, రామ్ ప్రసాద్, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రాపురం(పటాన్‌చెరు): సేవాలాల్ జయంతిలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి


జహీరాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు


పటాన్‌చెరు టౌన్: సేవాలాల్ జయంతిలో పాల్గొన్న నీలం మధును సన్మానిస్తున్న దృశ్యం

క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ర్యాకల్‌కు చెందిన భూమయ్య, అంజయ్యలకు రూ.7వేల చొప్పున, హంగిర్గా(కె)కు చెందిన బసప్పకు రూ.14వేలు, కల్హేర్ మండలం రాపర్తికి చెందిన ఎల్లమ్మకు రూ.24వేల చెక్కులు అందజేశారు.

గ్రామాల అభివృద్ధికి కృషి


హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించిన మల్లికార్జున్ పాటిల్

రాయికోడ్(అందోల్): గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, ఎంపీ బీబీ పాటిల్‌ల సహకారంతో కృషి చేస్తానని జెడ్పీటీసీ సభ్యుల జిల్లా ఫోరం అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్ అన్నారు. సీంగితం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ అందోల్ నియోజక వర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేతో పాటు ఎంపీ బిబి పాటిల్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ పాటిల్, ప్రశాంత్ పాటిల్, మాహరూఫ్ అలీ, శంకరయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం


బహుమతులు అందజేస్తున్న శంకరప్ప

నారాయణఖేడ్: శ్రీసత్యసాయి సేవాసమితి నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఖేడ్ పట్టణంలోని వివేకానంద ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, కన్సోలేషన్ బహుమతులు గెల్చుకున్నారు. బుధవారం శ్రీసత్యసాయి సేవాసంస్థల జిల్లా కన్వీనర్ శంకరప్ప పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులను అందజేశారు.

కేలండర్ ఆవిష్కరణ


కేలండర్ ఆవిష్కరిస్తున్న డీఎస్పీ బాలాజీ

నారాయణఖేడ్: ఖేడ్‌లోని పారామిలటరీ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్‌కు సంబంధించిన 2023 కేలండర్‌ను డీఎస్పీ కార్యాలయ ఆవరణలో బుధవారం డీఎస్పీ బాలాజీ, ఎస్ఐ వెంకటరెడ్డి, అసోసియేషన్ బాధ్యులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అమర జవాన్ల కుటుంబీకులను ఆదుకోవడంతోపాటు సేవా కార్యక్రమాలను చేపడుతుండటం అభినందనీయమని డీఎస్పీ కొనియాడారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి విజయరావు, సహాయ కార్యదర్శి శ్రీనివాస్, సుధాకర్, వీరయ్య, పీరయ్య, ఇస్మాయిల్, శశిధర్, రవీందర్, రాజు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

హత్నూర(సంగారెడ్డి): కొన్యాల గ్రామంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి మూడో వార్షికోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోపూజ, గణపతి హోమం, శత రుద్రాభిషేకం, 108 కళశాలతో శివలింగానికి పంచామృతాల అభిషేకం నిర్వహించారు.

కొనసాగుతున్న విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు

వట్‌పల్లి(అందోల్): గొర్రెకల్ గ్రామంలో సంగమేశ్వర, ఊరడమ్మ, భూలక్ష్మమ్మ, సాయిబాబా విగ్రహప్రతిష్ఠాపనోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం గణపతి పూజ, పుణ్యావాచనము, సామూహిక కుంకుమార్చన, చండీ, రుద్రమహీయాగములు, జలదివాసము నిర్వహించారు. గురువారం యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, శుక్రవారం ఊరడమ్మకు నైవేద్యం సమర్పణ, అనదానం నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు సన్మానం


ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): పట్టణంలోని హనుమాన్ దేవాలయ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను బుధవారం శ్రీ వీరహనుమాన్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి సహకరించినందుకు ఎమ్మెల్యేతో పాటు జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్యలను శాలువాకప్పి సన్మానించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులగం శ్రీనివాస్, గాజుల రవి, పురం సతీష్, రఘు, కరుణేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా షీ టీమ్


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు టౌన్: మహిళలకు అండగా షీ టీమ్ ఉందని పటాన్ చెరు షీటీమ్ ఎస్ఐ నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో షీటీమ్ సేవలపై హెడ్ కానిస్టేబుల్ వీరమణితో కలిసి బుధవారం అవగాహన కల్పించారు. విద్యార్థులకు షీ టీమ్ సేవలు, సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు వివరించారు. ఆకతాయిలు ఎవరైనా వేధిస్తే 100కు లేదా 7901148896 కు ఫోన్ చేసి సమాచారం చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్


నిరసన చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): మనువాదాన్ని వ్యతిరేకించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పి. అశోక్ ప్రజలకు పిలుపునిచ్చారు. మనుస్మృతి గ్రంథ ఆవిష్కరణను నిరసిస్తూ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై మనువాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం రద్దుకు ఆర్ఎస్ఎస్, బీజేపీలు కుట్రచేస్తున్నాయన్నారు. వీరి కుట్రలను తిప్పికొట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు మల్లేశం, మహేష్, ప్రభుదాస్, శ్రీనివాస్, సురేష్, సందీప్, ఆనంద్, మనోజ్, సంతోష్, విజయ్, మహేష్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలు వినియోగించుకోండి


రాజీవ్‌చౌక్ వద్ద ప్రచారం చేస్తున్న డీఎం

నారాయణఖేడ్: మహాశివరాత్రి సందర్భంగా ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని ఆర్టీసీ డీఎం మల్లేశయ్య కోరారు. రాజీవ్‌చౌక్‌లో బుధవారం అసిస్టెంట్ డీఎం ప్రవీణ్‌కుమార్, మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు, సిబ్బంది సాయిలు, పాండు తదితరులతో కలిసి ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నారు. 17 నుంచి 21వరకు 40మంది భక్తులు ఉంటే వారికి బస్సు అద్దెలో 10శాతం రాయితీ కల్పిస్తున్నామన్నారు. ఏడుపాయలకు వెళ్లి వనదుర్గామాతను దర్శించుకుని ఆలయకమిటీ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్‌తో ప్రత్యేకబస్సుల వివరాలను చర్చించారు.

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి


కానుకుంటలో స్వామి వారిని దర్శించుకుంటున్న కాట సుధ

జిన్నారం(పటాన్‌చెరు): మల్లన్న స్వామి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధ ఆకాంక్షించారు. బుధవారం ఆమె కానుకుంట, రాంరెడ్డి బావి గ్రామాలలో నిర్వహించిన మల్లన్న జాతర ఉత్సవాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వీరారెడ్డి, ఎంపీటీసీలు గోవర్ధన్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, కానుకుంట సర్పంచ్ నీలమ్మ, పాల్గొన్నారు.

పంటల పరిశీలన

రాయికోడ్(అందోల్): నాగ్వార్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న శనగ, జొన్న, తెల్లకుసుమ పంటలను బుధవారం మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ పరిశీలించారు. పంటల సాగులో పాటించాల్సిన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో మండలంలో 4,395ఎకరాల్లో శనగ, 54 ఎకరాల్లో వరి, 21 ఎకరాల్లో పత్తి, 58 ఎకరాల్లో వేరుశనగ, 1,036 ఎకరాల్లో జొన్న, 46 ఎకరాల్లో మొక్కజొన్న, 524 ఎకరాల్లో తెల్లకుసుమ, 53 ఎకరాల్లో పొద్దు తిరుగుడు సాగు చేస్తున్నారన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల పరిశీలన అనంతరం పంటల వివరాలను నమోదు చేస్తామన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ నారాయణ నాయక్


సమస్యలను వివరిస్తున్న రమణ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ నారాయణ నాయక్ అన్నారు. బుధవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నైబర్ హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరగారి రమణ రోడ్లపై భారీ గేట్స్, హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

మెడ్వాన్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి


క్రీడాపరికరాలు అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నామని మెడ్వాన్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. బచ్చుగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పార్కర్ హాని ఫిన్ ఇండియా సహకారంతో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు క్రీడా పరికరాలు, కంప్యూటర్, ప్రింటర్ అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమేకాకుండా ప్రతి ఒక్కరూ పాఠశాలల్లో చేరే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్ వెంకటేశం బచ్చు గూడెం పాఠశాల హెచ్‌ఎం అమరేందర్ రెడ్డి, ఇంద్రేశం పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ మహాజీవ్ పాల్గొన్నారు.

మొగుడంపల్లిలో హాథ్‌సే హాథ్ జోడో యాత్ర


ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

జహీరాబాద్: మొగుడంపల్లిలో కాంగ్రెస్ హాథ్‌సే హాథ్ జోడో నిర్వహించారు. బుధవారం గౌసాబాద్ గ్రామంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్‌ను తిరిగి అధికారంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మక్సూద్, గుండ్‌రెడ్డి, అర్షద్ పటేల్, మల్లికార్జున్‌రెడ్డి, బాబు మోహన్‌రెడ్డి, బక్కయ్య, వినాయక్‌రెడ్డి, బాబా పటేల్, చందర్ నాయక్, ఖన్నూనాయక్, రూప్‌సింగ్, గఫార్, ఫరీద్, నందప్ప, అంజప్ప, రాజు, జగన్, నాగిరెడ్డి, జట్టెప్ప, అశోక్‌రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యం


నియామక పత్రం అందుకుంటున్న దృశ్యం

సంగారెడ్డి టౌన్: రాబోయే రోజుల్లో అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని బహుజన్ నేషనల్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.పద్మారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం సంగారెడ్డిలోని అంబేడ్కర్ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అందించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. తమ పార్టీ అధికారంలోకొస్తే పేద, బలహీన, బడుగు, మైనారిటీ వర్గాలకు సమ న్యాయం చేస్తుందని తెలిపారు. అనంతరం బహుజన నేషనల్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా గడ్డ మీది సత్యంను నియమించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు, మెదక్ పార్లమెంటు ఇన్‌చార్జి మనోహర్ పాల్గొన్నారు.

17 నుంచి ఉర్సు

హత్నూర(సంగారెడ్డి): కాసాల శివారులో గల దౌల్తాబాద్ బస్టాండ్ సమీపంలో 17న హజ్రత్ సయ్యద్ ఆబేద్ హుస్సేన్ చిస్తి ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 17న సందల్ ముబారక్ (గంధం), 18 చిరగా(దీపారాధన) సమ కార్యక్రమం, 19న కత్మ ఖురాన్ జియరత్ ఫాతిహా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్: పట్టణంలోని బాబానగర్‌కు చెందిన ఎం.శేషాచలంకు మెరుగైన వైద్యానికి రూ.లక్ష ఎల్‌ఓసీని ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు అందజేశారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్‌ఓసీ అందజేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ వైద్యం కోసం ఇస్తున్న ఆర్థిక సాయం పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాబీ, సత్యం, యూనూస్ పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన


చాల్కి నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని చాల్కి, చీకూర్తి, ముర్తుజాపూర్, కాకిజన్‌వాడ తదితర గ్రామాల్లోని నర్సరీలను ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి పరిశీలించారు. బుధవారం ఆయా గ్రామాల్లో పర్యటించిన ఆయన నర్సరీల్లో పెంచుతున్న మొక్కల వివరాలు తెలుసుకున్నారు. జూన్ నాటికి వాటిని సిద్ధం చేయాలని పీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.

ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు

జోగిపేట(అందోల్): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పదోతరగతి ప్రతిభ పరీక్షను 20న జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ తెలిపారు. బుధవారం ప్రతిభ పరీక్షకు సంబంధించిన కరపత్రాన్ని అందోలు ఎంఈఓ బండి కృష్ణ విడుదల చేశారు. పరీక్షలు వ్రాయాలనుకున్న వారు ఫోన్ నంబర్ 9652510276ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, యాకూబ్, అనిల్ రాజు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ శ్రీశైలానికి బయలు దేరిన శివ స్వాములు
న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని మల్గి సర్పంచ్, గురుస్వామి మారుతి యాదవ్ ఆధ్వర్యంలో శివ దీక్షా పరులు శ్రీశైలానికి బయలు దేరారు. శ్రీనవనాథ్ సిద్ధిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శివ స్వాములు ఇరుముడితో శ్రీశైలానికి బయలు దేరి వెళ్లారు.

◆ నేడు ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం
జోగిపేట(అందోల్): జోగిపేట ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా బస్వ సత్యప్రకాశ్, ఉపాధ్యక్షుడిగా రంగ హరిప్రసాద్, చికోటీ శంకర్, ప్రధాన కార్యదర్శిగా కన్నయ్య గారి వరప్రసాద్, మధిరె మురళిధర్, కోశాధికారిగా గజవాడ రాజు, జాయింట్ సెక్రెటరీగా కోట నరేష్, బీపేట సంపత్ కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం గురువారం జోగిపేటలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ప్రధాన కార్యదర్శి కేవీ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే క్రాంతికిరణ్ హాజరవుతారని వారు తెలిపారు.

◆ మల్లికార్జున స్వామి జాతరకు విరాళం
జిన్నారం(పటాన్‌చెరు): ఊట్ల గ్రామంలో 19, 20 తేదీలలో జరిగే మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ బుధవారం రూ. 20 వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ రమేష్, మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వడ్డె క్రిష్ణ, ఉప సర్పంచ్ రవీందర్, నాయకులు బిక్షపతి, జీతయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

◆ అదానీ కుంభకోణంపై విచారణ జరిపించాలి
సదాశివపేట(సంగారెడ్డి): అదానీ కుంభకోణంపై సుప్రీంకోర్టు జడ్జీతో సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెద్దాపురం వినోద డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ మనోహర్ చక్రవర్తికి వినతి పత్రం అందజేశారు.

◆ మొక్కలు నాటిన అధికారులు
రామచంద్రాపురం(పటాన్‌చెరు): స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గురువారం తెల్లాపూర్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ యాదగిరి రెడ్డి, ఆర్వో వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

◆ నూనెగింజల సాగుకు ప్రోత్సాహం
కోహీర్(జహీరాబాద్): నూనె గింజల పంట సాగును ప్రోత్సహించడానికి కృషి చేస్తున్నామని సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి తెలిపారు. బుధవారం ఆయన రైతులతో కవేలి శివారులోని తెల్లకుసుమ పంట పొలాలను సందర్శించారు. జహీరాబాద్ డివిజన్‌లో అధిక దిగబడులను ఇచ్చే ఐఎస్ఎఫ్-764 రకం తెల్ల కుసుమ పంటను 500 ఎకరాల్లో సాగుకు ప్రోత్సహించామని తెలిపారు. ఈ రకం పంట నీటి ఎద్దడిని తట్టుకొని అధిక దిగుబడులను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీనివాస్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు యాదవరెడ్డి, రైతులు రాఘవేందర్‌రెడ్డి, రాజు, మొగులయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం
మునిపల్లి(అందోల్): గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైతర సాయికుమార్ బుధవారం తెలిపారు. మన్‌సాన్‌పల్లి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. అందోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సహకారంతో మునిపల్లిలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పరశురాం గౌడ్ పాల్గొన్నారు.